

తానూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ముథోల్ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



లోకేశ్వరం : ప్రజలకు పథకాలను వివరిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్, నేతలు

# బీఆర్ఎస్‌ను ఆదరించండి..

- ముథోల్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన యువకులు
- ఊరూరా నేతల ప్రచారం

భైంసా, నవంబర్ 15 : నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఈ ఎన్నికల్లోను తనను ఆదరించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి కోరారు. మంగళవారం రాత్రి భైంసాలోని సంజీవ్ రెడ్డి ఫ్యాక్టరీలో పలువురు ముస్లిం యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో వారికి విఠల్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సుమారు 50 మంది వరకు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. నాయకులు పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ హైమద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆసిఫ్, విలాస్ గాదేవార్ తదితరులు పాల్గొన్నారు.

### 150 మంది బీఆర్ఎస్‌లో చేరిక

కుభీర్, నవంబర్ 15 : మండల కేంద్రానికి చెందిన 150 మంది బీజేపీకి చెందిన మహిళలు, యువకులు, నాయకులు మంగళవారం రాత్రి భైంసాలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికి ఆయన గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బొప్ప గణేశ్, పోగుల లింగన్న, శేరి భూమన్న, ధన్గరి భూమన్న, బొప్ప నాగబాయి, రమాబాయి, తాండ్ర అంజు, ఫేరోజ్‌ఖాన్, దొంతుల గణేశ్, యువకులు పార్టీలో చేరారు. అలాగే నిగ్వ, పాంగర్‌పాడ్, మౌలా, ఓల్డ్ సాంవ్లి, లింగి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఆయా చోట్ల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నీల అనిల్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, వైస్ ఎంపీపీ మొహియుద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ రేకుల గంగా చరణ్, మార్కెట్ చైర్మన్ కందూర్ సంతోష్, శంకర్ చౌహాన్, బొప్ప నాగలింగం బీ పెంటాజీ, మహిపాల్ రెడ్డి, దిగంబర్ పటేల్, బాపురావు, నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు కిరణ్ కొమ్రెవార్ పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు.



లోకేశ్వరం : ప్రచారంలో భారీగా పాల్గొన్న గ్రామస్తులు, బీఆర్ఎస్ కార్యకర్తలు

### నాయకుల ప్రచారం

భైంసా, నవంబర్ 15 : భైంసాలోని పలు ఏరియాల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ హైమద్, సీనియర్ నాయకులు మురళీ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి తోట రాము, సూరి, భోజారాం, గంగారాం,ఉషనొళ్ల రెడ్డి ఉన్నారు.

### కుంబిలో..

భైంసాటౌన్, నవంబర్ 15 : మండలంలోని కుంబి గ్రామంలో మండల బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సూర్యం రెడ్డి, నాయకులు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే



భైంసా : ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మైనార్టీ యువకులు

విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో బీఆర్ఎస్ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

### తానూర్‌లో..

తానూర్, నవంబర్, 15 : మండల కేంద్రంలో బుధవారం ఇంటింటికీ తిరుగుతూ విఠల్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కానుగంటి పోతారెడ్డి మాట్లాడుతూ ప్రతి పక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు తాడేవార్ విఠల్, హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్‌రావుపటేల్, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, చంద్రకాంత్‌యాదవ్, కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌పటేల్, ఉప సర్పంచ్ నయూమ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముథోల్‌లో..

ముథోల్, నవంబర్ 15 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకూ అందుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ప్రజలు, ఓటర్లు కారు గుర్తుకు ఓటు వేసి విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ముథోల్ మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, విశ్వంబర్, కేర్బా, గంగాధర్ పటేల్ తదితరులు ఉన్నారు.

### గఢ్‌చాందలో..

లోకేశ్వరం, నవంబర్ 15 : గఢ్‌చాంద గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్పందన చూస్తే ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొన్నారు. కిరణ్ కొమ్రెవార్, ఎంపీపీ లలితా భోజన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, సింగిల్ విండో చైర్మన్ రత్నాకర్ రావు, సర్పంచ్ వెంకట్ రావు, నాయకులు కపిల్, సుదర్శన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్యాట సుధాకర్, బండి ప్రశాంత్ పాల్గొన్నారు.

# వేర్వేరు చోట్ల ముగ్గురి ఆత్మహత్య

భైంసాటౌన్, నవంబర్ 15 : వేర్వేరు చోట్ల వివిధ కారణాలతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. భైంసా మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చాకేటి భోజన్న (35) బుధవారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. భోజన్న ఐదు సంవత్సరాల క్రితం బతుకు దెరువు కోసం విదేశాలకు వెళ్లాడు. అక్కడ సంపాదన సరిపోక అప్పులయ్యాయి. రెండు సంవత్సరాల క్రితం స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. అప్పు చేసి ఇల్లు కట్టాడు. అప్పు ఎలా తీర్చాలో తెలియక సంవత్సరం క్రితం నుంచి మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో బుధ వారం ఉదయం పొలానికి నీళ్లు పారించడానికి వెళ్తున్నా.. అని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. పొలం వద్ద బావిలో దూకి ఆత్మహత్య చేసు కున్నాడు. భోజన్నకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

### చింతకుంటలో..

ముథోల్, నవంబర్ 15 : మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన ఎల్లవ్వ ఆరోగ్యం బాగాలేక తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఎస్ఐ సాయికిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లవ్వకు తరచూ అనారోగ్యంతో బాధపడుతున్నది. దీంతో తన ఇంట్లోనే ఉరేసుకు న్నదని ఎస్ఐ వివరించారు. ఎల్లవ్వ కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

### ఉమ్రి(కే)లో..

తానూర్, నవంబర్ 15 : మండలంలోని ఉమ్రి(కే) గ్రామానికి చెందిన దేశెట్టివార్ సాయినాథ్ (33) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సాయినాథ్ మద్యానికి బానిస కావడంతో కుటుంబీకులు తాగవద్దని సూచించారు. మంగళవారం సాయంత్రం చేనుకు వెళ్లిస్తానని చెప్పి చేనులో పురుగుల మందు తాగి స్పృహ తప్పి పడిపోయాడు. సాయినాథ్ ఇంటికి రాలేదని చేనులోకి వెళ్లి చూడగా పడి ఉండడంతో కుటుంబసభ్యులు భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో సాయినాథ్ మృతి చెందాడు. సాయినాథ్ భార్య మీనాక్షి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, నవంబర్ 15 : నిర్మల్ జిల్లాలో ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలతో పాటు వచ్చే నెల 3న జరగనున్న కౌంటింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాల్‌టెక్నిక్ కళాశాలలోని కౌంటింగ్, స్ట్రాంగ్ రూమ్ కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రం నిర్మల్‌లో ఉన్నందున కౌంటింగ్ నిర్వహించేందుకు అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. పార్కింగ్, భద్రత, ఓట్ల లెక్కింపు, సీసీ కెమెరాలు, లైటింగ్, ఫ్యాన్స్, బారికేడ్స్ ఏర్పాటు, తదితర విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, అధికారులు అశోక్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

### పోస్టల్ బ్యాలెట్‌కు 1630 మంది దరఖాస్తు

భైంసా, నవంబర్ 15 : ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు గానూ పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. బుధవారంతో గడువు ముగియగా భైంసాలోని ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత విభాగంలో పోస్టల్ బ్యాలెట్ కోసం 1630 మంది దరఖాస్తులు అందజేశారు. అంతేకాకుండా ఇంటి నుంచి ఓటు వేసేందుకు గానూ దివ్యాంగులు, 80 ఏళ్ల పైబడిన వృద్ధులు 224 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

### పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

ముథోల్, నవంబర్ 15 : మండల కేంద్రంలోని రబీంద్ర పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందకు పైగా ఇంట్లో తయారు చేసిన వంటకాలను విద్యార్థులు తీసుకొచ్చారు. వాటిని ఉపాధ్యాయులు, విద్యార్థులు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాయినాథ్ మాట్లాడుతూ సహజ సిద్ధమైన వంటలను తయారు చేసినట్లు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్, చైర్మన్ భీంరావు దేశాయ్, పోతన్నయాదవ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.